

# ఉక్కు ప్రేమ!

## నిబంధనలు తుక్కు తుక్కు

- **కరవు జిల్లా పొట్టకొట్టి ఓఎంసీకి గనుల కేటాయింపు**
- **తాడిపత్రి ఫ్యాక్టరీకి మొండిచేయి**
- **విశాఖ ఉక్కు పోటీలో చిత్తు**
- **కట్టబోయే బ్రహ్మణి ముందు ప్రజా ప్రయోజనం వెలవెల**

హైదరాబాద్, న్యూస్‌టుడే: వడ్డించే వాడు మనవాడైతే బంతి భోజనంలో ఎక్కడ కూర్చున్నా పర్లేదు. ఒక ముద్ద దొరుకుతుంది. వడ్డించేవాడే అంతా తనవాళ్లకే పెట్టాలనుకుంటే...? మిగతా వాళ్లకు ఎండుడే. అనంతపురం జిల్లాలో గత ఐదేళ్లుగా ఇనుప గనుల కేటాయింపులన్నీ ఇదే విధంగా జరిగాయి.

కరవు జిల్లా అనంతపురంలో ఐరన్‌ఓర్ గనులున్నాయన్న ఉద్దేశంతో 'ఎస్‌జేకే స్టీల్స్' అనే సంస్థ స్థానికంగా తాడిపత్రిలో 5 లక్షల టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించింది. నిర్మాణం దాదాపు పూర్తవుతున్న దశలో 300 హెక్టార్ల గనులను కేటాయించాలని 2003లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది.

32 మంది బలిదానంతో విశాఖపట్టణంలో ఆంధ్రుల హక్కుగా ఏర్పడిన ఉక్కు కర్మాగారం నాణ్యతకు మారుపేరుగా నిలిచింది. సొంత గనుల కోసం పొరుగు రాష్ట్రాలన్నింటినీ ప్రాధేయపడినా అక్కడ దానికి అవకాశం చిక్కలేదు. సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌నైనా అవకాశం దక్కుతుందని ఆశించింది. రాష్ట్రంలో సొంత గనుల కోసం 2004 నుంచి విజ్ఞప్తులు చేస్తూ వస్తోంది. ఓబుళాపురం అటవీ ప్రాంతంలో 304 హెక్టార్లలో ఇనుప గనుల కోసం 2006 అక్టోబరు 30న అధికారికంగా దరఖాస్తు చేసుకుంది.

దివంగత నేత వైఎస్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు ఉక్కు కర్మాగారాలకు ఒక్క ఎకరమూ కేటాయించలేదు. ఇనుప గనుల కోసం ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా తిరిగి విసిగి, వేసారిపోయి ఎస్‌జేకే స్టీల్స్ యాజమాన్యం ఉక్కు కర్మాగారాన్ని వేరే వాళ్లకు అమ్ముకొని బయటపడింది. విశాఖ ఉక్కు కర్మాగారం ఇప్పటికీ గనులు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చుట్టూ తిరుగుతూనే ఉంది.

ఈ రెండింటినీ కాదని ఇనుప గనులు ఎవరికిచ్చారు? అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ కుటుంబ సన్నిహితుడైన గాలి జనార్దనరెడ్డి నేతృత్వంలోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి కట్టబెట్టారు.

డి.హీరేహాళ్ మండలం మలపనగుడి ప్రాంతంలో 300 హెక్టార్లలో ఇనుప గనులను కేటాయించాలని ఎస్‌జేకే స్టీల్స్ 2003 నవంబరు 15న గనుల శాఖకు దరఖాస్తు చేసుకుంది. అప్పటికే తాడిపత్రి వద్ద 650 ఎకరాల్లో ఉక్కు కర్మాగారం నిర్మాణం దాదాపుగా పూర్తి చేసింది. ప్రభుత్వం ఇనుప గనులు కేటాయిస్తే ఉత్పత్తి ప్రారంభం చేయాలనుకుంది. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీను

(మిగతా 2లో)